

పుణ్య దంపతులకు

వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సీనియర్ జర్నలిస్ట్, కవి, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు, వరంగల్ వాయిస్ ఎడిటర్ శ్రీమతి & శ్రీ గడ్డం కేశవమూర్తి-సంధ్యారాణి దంపతలకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

ఇట్లు:
వరంగల్ వాయిస్ బృందం | సామల సూర్యప్రకాశ్, వెన్ను రాము, గోలి రవి, సిద్దోజు రాకేశ్, ఉస్నగిరి శ్రీకాంత్, బొజ్జం చొక్కారావు, పూజారి విజయ్



# వరంగల్ వాయిస్

Evening Daily

సంపుటి : 05 | సంచిక : 063
పేజీలు : 09 | వెల: రూ.5/-

మంగళవారం
ఫిబ్రవరి 17, 2026

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net


# అన్నా.. ఎందుకీ నిర్లక్ష్యం?










- పశ్చిమ ఎమ్మెల్యేని ప్రశ్నిస్తున్న స్థానికులు
- డీసీసీ భవన్ ఎదుటే గుంతలమయమైన రోడ్డు
- రాజకీయ బిక్ష పెట్టిన ఏరియాపైనే చిన్నచూపా
- అధ్వానంగా కుమారపల్లి, రెడ్డి కాలనీ రహదారి
- ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నా పట్టించుకోవడం లేదంటూ అసహనం

ఆయన అంచెలంచెలుగా ఎదిగిన నాయకుడు. క్షేత్ర స్థాయిలో ప్రజల కష్టాలు తెలిసిన నేత. వరంగల్, హనుమకొండ జిల్లాల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా తనదైన మార్క్ నమోదు చేసుకొని ప్రస్తుతం పశ్చిమ ఎమ్మెల్యేగా, నమ్ముకున్న ప్రజలకు అండగా ఉంటున్న నాయకుడు నాయిని రాజేందర్ రెడ్డి. నియోజకవర్గంలో సమస్య ఎక్కడ ఉన్నా నేనున్నానంటూ ముందుండి పరిష్కరిస్తున్న నాయినికి జనం నీరాజనం పలుకుతున్నారు. ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని సమస్యలను సైతం తన చతురతతో ఇట్టే పరిష్కరిస్తూ అందరిచేత శబాష్ అనిపించుకుంటున్నారు. అయితే ఎవరి మెప్పకోసమో కాని తనకు రాజకీయ బిక్ష పెట్టిన కుమారపల్లి, రెడ్డి కాలనీ రహదారి నిర్మాణంలో నిర్లక్ష్యం వహించడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) భవన్ ఎదుట గుంతలమయమైన ప్రధాన రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతూ ప్రాణాలు కోల్పోతున్నా పట్టించుకోకపోవడంపై రగిలిపోతున్నారు. ఈ రోడ్డుతో ఉన్న పేగు బంధాన్ని తెంచుకోవద్దంటూ హితవు పలుకుతున్నారు. ఒక ఎమ్మెల్యేగా ప్రదాన రహదారి సమస్యను పరిష్కరించే హోదాలో ఉన్నప్పటికీ ఏ మాత్రం చొరవ చూపకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇద్దరి, ముగ్గురిని కాపాడేందుకు రహదారి పనులను అటకెక్కిస్తే భవిష్యత్తులో వ్యక్తిగతంగా, పార్టీ పరంగా నష్టం వాటిల్లే ప్రమాదముందన్న హెచ్చరికలు జారీచేస్తున్నారు.

-వరంగల్ వాయిస్, హనుమకొండ

వివరాలు 2లో..



## ఘనంగా ఉషశ్రీ-ప్రదీప్ ల వివాహ వార్షికోత్సవం

వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి–సంధ్యారాణి దంపతుల కూతురు మామిడి ఉషశ్రీ–ప్రదీప్ ల ఏడవ వివాహ వార్షికోత్సవ కార్యక్రమం హనుమకొండలో మంగళవారం ఘనంగా జరిగింది. వీరిని కుటుంబ సభ్యులు ఆశీర్వదించారు. మామిడి ఉషశ్రీ–ప్రదీప్ దంపతులకు ఎడిషన్ ఇంచార్జి సామల సూర్య ప్రకాష్, డెస్క్ ఇంచార్జి గోలి రవి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజాస్వామ్యాన్ని సమాధి చేసిన కాంగ్రెస్

- రాజకీయాల్లో ఉండాలా వద్దా అనిపిస్తోంది
- కంటతడి పెట్టిన ఎర్రబెల్లి



2లో..



9లో..

## అమావాస్య సందర్భంగా అన్నదానం

శ్రీ మార్కండేయ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహణ